జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ సోమవారం 12 అక్టోబర్ 2026 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఇసుక దందా

## లారీల్లో అక్రమంగా తరలించి దర్జాగా వ్యాపారం

**నిజామాబాద్**

ఉమ్మడి జిల్లాలో మంజీరా పరీవాహక ప్రాంతం ఇసుక దందాకు అడ్డాగా మారింది. ప్రభుత్వ పనుల పేరు చెప్పి అక్రమంగా తరలిస్తున్నారు. మహారాష్ట్రకు యథేచ్ఛగా లారీలు పంపుతూ అక్రమార్కులు నిత్యం రూ.లక్షలు పోగేసుకుంటున్నారు. స్థానిక అధికారులు ప్రేక్షకుల్లా ఉండిపోవడం విమర్శలకు తావిస్తోంది. ఎంతో కొంత ముట్టజెప్పడం వల్లే వారు ఉదాసీనత ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

జుక్కల్, బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో మంజీరా ప్రవహిస్తోంది. దాదాపు 20 మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఇసుక తవ్వేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు మెదక్, సంగారెడ్డి, హైదరాబాద్, మహారాష్ట్ర వైపు తరలిస్తున్నారు. రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్‌లకు సైతం భారీ స్థాయిలో ఇసుక తరలుతోంది. అయినా, అధికారులు వాహన తనిఖీలు చేపట్టడం లేదు. పట్టణాల్లో భారీగా డంప్ చేసి ఇసుకను విక్రయిస్తున్నారు. అయినా పోలీసులు, గనులు, రెవెన్యూ శాఖ అధికారులు ఇసుక అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోవడం లేదు.

జగిత్యాల జిల్లా కథలాపూర్ వాగు నుంచి భారీ వాహనాల్లో ఇసుకను తెచ్చి ఆర్మూర్ పట్టణం పెర్కిట్ వద్ద బహిరంగంగా విక్రయిస్తున్నారు. అధికారులు అప్పుడప్పుడూ ఒకటి, రెండు లారీలను పట్టుకుంటున్నారు. ఒకే వేబిల్లుపై వివిధ వాహనాల్లో ఇసుకను తెచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారు.

నిజామాబాద్ జిల్లాలోని పొతంగల్ మండలం కొడిచెర్ల వద్ద మంజీరాలో టీజీఎండీసీ (తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ) ఇసుక క్వారీ ఉంది. ఇది ఓ నేత బంధువు అధీనంలో కొనసాగుతున్నట్లు సమాచారం. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో కొనసాగుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల నిర్మాణాలకు ఇక్కడి ఇసుక కేటాయించారు. ఇసుక లారీలకు సంబంధిత వివరాలతో బ్యానర్ కట్టాలి. అనుమతితో పది లారీలు వెళితే, అనధికారికంగా మరో పది ఎలాంటి బ్యానర్ లేకుండా తరలుతున్నాయి. ట్రాక్టర్లయితే లెక్కేలేకుండా పోతోంది. పొతంగల్ నుంచి బాన్సువాడ మీదుగా మెదక్, హైదరాబాద్ మార్గంలో.. మరోవైపు బోధన్ మీదుగా నిజామాబాద్ వైపు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు.




# నర్సన్నపల్లిలో వైభవంగా దుర్గామాత ఉత్సవాలు!



- బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు
- తొమ్మిది రోజుల పాటు వివిధ అవతారాల్లో దుర్గామాత దర్శనం
- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..
- గ్రామంలో నెలకొన్న పండుగ వాతావరణం

# ఇందల్వాయిలో ఆధ్యాత్మిక శోభ: వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



**ఇందల్వాయి, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):**మండల కేంద్రమైన ఇందల్వాయి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక చైతన్యంతో ప్రారంభమ య్యాయి. ఉత్సవాల శుభసందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో గురుస్వాముల పర్యవేక్షణలో ఆధ్యాత్మిక వాతావరణంలో భారీ మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 110 మంది భక్తులు ఒకేసారి నిష్ఠతో మాలధారణ చేశారు.

# పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

- 275 మంది లబ్ధిదారులకు రూ. 2.75 కోట్లకు పైగా ఆర్థిక సాయం
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక**

**ఎంపీడీవో హెప్సీబా రాణి**

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 11(ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) హెప్సీబా రాణి తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు.ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురయ్యే సమస్యలు, గ్రామాల్లో నెలకొన్న ఇబ్బందులు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలు, ఇతర ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను స్పష్టంగా తెలియజేస్తూ సంబంధిత వివరాలతో దరఖాస్తులు అందజేస్తే, వాటిని పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**అన్ని శాఖల అధికారులు హాజరు**

ప్రజావాణి కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొంటారని ఎంపీడీవో హెప్సీబా రాణి తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి తమ ఇబ్బందులను వివరించవచ్చని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కృషి చేస్తారని తెలిపారు.

ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజలు చురుకుగా పాల్గొనాలని ఆమె కోరారు. తమ గ్రామాల్లోని సమస్యలను అధికారులకు తెలియజేసి, వాటి పరిష్కారానికి సహకరించాలని సూచించారు.

**సమస్యల పరిష్కారానికి ప్రజలు ముందుకు రావాలి**

మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజావాణి కార్యక్రమం గురించి తెలుసుకుని, తమకు సంబంధించిన సమస్యలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు విన్నవించుకోవాలని ఎంపీడీవో సూచించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకుని అధికారులకు సహకరించాలని ఎంపీడీవో హెప్సీబా రాణి కోరారు.

## ఘనంగా దుర్గాదేవి మాలాధారణ కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామంలోని శ్రీ శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి ఆలయంలో ముదిరాజ్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మాలాధారణ, కండువా ధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పండితులు నెమలి నాగరాజు శర్మ ఆధ్వర్యంలో దాదాపు 70 మంది భక్తులకు మాలాధారణ, కండువా ధారణ చేయించారు.ఈ కార్యక్రమం అమ్మవారి ఆశీస్సులతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. భక్తులు అమ్మవారిపై భక్తిని చాటుకుంటూ నవరాత్రి దీక్షను భక్తిశ్రద్ధలతో కొనసాగించేందుకు సిద్ధమయ్యారు.ఈ సందర్భంగా ముదిరాజ్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు దండేబోయిన సంజీవ్ మాట్లాడుతూ, అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరి సహకారంతో ఐకమత్యంగా, నిర్వహిస్తున్నామని, భక్తులందరికీ శ్రీ శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఆకాంక్షించారు.

## రజక సంఘం కమిటీల ఎన్నిక



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 11** లింగంపేట మండలంలోని శెట్పల్లి మరియు సంగారెడ్డి గ్రామ రజక సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల సమన్వయకర్త సం సంగ్యపు సాయిలు తెలిపారు, నూతన కమిటీ సభ్యులుగా అధ్యక్షుడిగా బిక్కండ్ల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా బొంబాయి పర్వవ్వ, కోశాధికారిగా బండల్ల సాయిలు, ఎన్నికయ్యారు నూతన కమిటీ సభ్యులకు రజకులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కిష్టయ్య, భూమయ్య, సాయిబాబు, సాయిలు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీని కలిసిన పైడి ఎల్లారెడ్డి

**ఎల్లారెడ్డి , అక్టోబర్ 11:(ప్రజా జ్యోతి )**రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో తెలంగాణ బీజేపీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ మధుకర్ జీని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మరింత చేరువ కావడం వంటి అంశాలపై చర్చించారు.ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని వారు అభిప్రాయపడ్డారు.



## మద్యం విక్రయిస్తే రూ. 10 వేల జరిమానా

**సోమిర్యాగడ్ తాండలో ఏకగ్రీవ తీర్మానం**

**ఎల్లారెడ్డి, అక్టోబర్ -11(ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డి మండలంలోని సోమిర్యాగడ్ తాండలో మద్యపాన రహిత గ్రామంగా మార్చేందుకు తాండ వాసులు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఆదివారం తాండలోని గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మాలోత్ ప్రియాంక గణేష్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశమైన తాండ వాసులు సోమిర్యాగడ్ తాండలో ఎవరైనా మద్యం విక్రయిస్తే రూ.10 వేల జరిమానా విధించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మేరకు బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మినా పోలీసు కేసుతో పాటు భారీ జరిమానా విధిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.మద్యం కారణంగా కుటుంబాల్లో ఆర్థిక నష్టాలు, వేధింపులు చోటుచేసుకుంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. తీర్మాన పత్రాన్ని ఎల్లారెడ్డి సంబంధిత శాఖ అధికారులకు తాండ వాసులు అందజేస్తామన్నారు.సమావేశంలో తాండ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.



## భవాని పేట గ్రామంలో దుర్గామాత మాల ధారణలు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 11** లింగంపేట మండలంలోని భవానిపేట గ్రామంలో శివాలయం వద్ద శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మాలాధారణ కార్యక్రమం నిర్వహించారు, భక్తులు భవానిమాత మాలలు ధరించారు, తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో దీక్ష పాటిస్తూ అమ్మవారిని పూజిస్తామని గ్రామస్తులు తెలిపారు.

## జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గా దోమల శ్రీధర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం కేంద్రం లోని రామారెడ్డి కి చెందిన దోమల శ్రీధర్ కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గా ఎన్నికయినట్లు తెలిపారు.

**వారు మాట్లాడుతూ...!**

ఈ పదవికి ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు, పద్మశాలి సంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని, కులస్తులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. అదేవిదంగా తనతో పాటు జిల్లా కార్యవర్గంలో సభ్యులుగా కోమటి దుర్గాప్రసాద్, దోమల ప్రకాష్ కూడా ఎన్నుకోబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు,పద్మశాలి కులస్తులు పాల్గున్నారు.

## పోలీసు తనిఖీ నుండి తప్పించుకోబోయి బావిలో పడ్డ రైతు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 11** లింగంపేట పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో పోతాయిపల్లి గ్రామానికి చెందిన రైతు ఎర్రం దేవయ్య అనే రైతు ద్విచక్ర వాహనంపై పోతాయిపల్లి నుండి లింగంపేటకి వెళ్తున్నాడు ఆ సందర్భంలో పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు చేస్తున్న సమయంలో రైతుకు ఎక్కడ ఫైన్ వేస్తారని భయం వేసి పక్కనే ఉన్న మత్తడి కాలువ మీదుగా లింగంపేటకు వెళ్లే ప్రయత్నం చేశాడు, ఈ క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పక్కనున్న బావిలో పడిపోయాడు, అప్పుడే అక్కడ ఉన్న ప్రజలు చూసి దేవయ్యను తన ద్విచక్ర వాహనాన్ని త్రాడుతూ లాగి రక్షించారు, అతను సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## మానసిక సమస్యలకు పరిష్కార వేదిక టెలి మానస్




**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 10** లింగంపేట శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం అంతే ముఖ్యమని వైద్యులు సూచిస్తున్నారు ఇటీవల లింగంపేట మండలంలో నిరాశ నిస్ స్పృహలకు గురి కావడం ఆర్థిక కుటుంబ తగాదాలు పరీక్షల ఒత్తిడి తదితర మానసిక సమస్యలు కేసులు ఉత్పన్నమవుతున్నాయి, జిల్లాలో మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు చేపడుతూనే వైద్య చికిత్సలు అందిస్తున్నారు, 14416 టెలి మానస్ ను సైతం సంప్రదించి కౌన్సిలింగ్ పొందవచ్చు అని వారు తెలిపారు.

## భవాని పేట గ్రామంలో దుర్గామాత మాల ధారణలు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 11** లింగంపేట మండలంలోని భవానిపేట గ్రామంలో శివాలయం వద్ద శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మాలాధారణ కార్యక్రమం నిర్వహించారు, భక్తులు భవానిమాత మాలలు ధరించారు, తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో దీక్ష పాటిస్తూ అమ్మవారిని పూజిస్తామని గ్రామస్తులు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలకు 12 రోజుల దసరా సెలవులు

**అక్టోబర్ 10 నుంచి 21 వరకు సెలవులు.. 22న పునఃప్రారంభం**

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 11(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలకు 12 రోజుల సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులకు సంబంధించిన సర్క్యులర్ జారీ చేసింది. అక్టోబర్ 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు అమల్లో ఉండనున్నాయి.దసరా పండుగ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో సేవలు పొందుతున్న చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సంబంధించి సెలవుల కాలంలో పాటించాల్సిన మార్గదర్శకాలను సంబంధిత అధికారులు అమలు చేయనున్నారు. సెలవులు ముగిసిన అనంతరం అక్టోబర్ 22వ తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాలు తిరిగి ప్రారంభం కానున్నాయి.



మెమో.నెం.5076-ICDS-1-2...AWCS కు దసరా సెలవులు PDF

మెమో.నెం.5076/ICDS-1/2018, తేది: 09.10.2026.

ఉప: WD&CW శాఖ ICDS 10.10.2026 నుండి 21.10.2026 వరకు అన్ని AWCలకు దసరా సెలవులు. ... THR జారీ చేయండి. కొన్ని సూచనలు జారీ చేయబడ్డాయి.

సూచన: 1. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు మరియు సహాయకుల నుండి అందిన విజ్ఞప్తి.
2. డైరెక్టర్, WC&CW డిపార్ట్‌మెంట్, హైదరాబాద్, తేది: 09.10.2026 వారి ...

పైన పేర్కొన్న సూచన ప్రకారం, రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు (AWCలకు) దసరా పండుగ సందర్భంగా 10.10.2026 నుండి 21.10.2026 వరకు (12 రోజులు) సెలవులు ప్రకటించాలని ...

పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు మరియు సహాయకులందరికీ 10.10.2026 నుండి 21.10.2026 వరకు (12 రోజులు) దసరా సెలవులు మంజూరు చేయడానికి ... అంగన్‌వాడీ కేంద్రాలు (AWCs) 22.10.2026 నుండి తిరిగి తెరువబడి ...

అందువల్ల, మీ అధికార పరిధిలో పనిచేస్తున్న సూపర్‌వైజర్‌లు, AWTలు మరియు AWHలకు సూచనలు జారీ చేయాలని DWOలు మరియు CDPOలకు ఆదేశించడమైనది.

జాయింట్ డైరెక్టర్ (ICDS)

DWOలు, WCD&SC విభాగం అందరికీ ఇలాంటి సూచనలే.

ఈ నేపథ్యంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు సెలవుల తేదీలను గమనించి, అక్టోబర్ 22 నుంచి కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయని గుర్తించాలని సంబంధిత వర్గాలు సూచిస్తున్నాయి.

# తెలంగాణ ఉద్యమ పునాది బియ్యాల జనార్ధన రావు

అక్టోబర్ 12 ప్రొఫెసర్. బియ్యాల జనార్దన్ రావు జయంతి

జి.లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** ఆదివాసీల ఆత్మబంధువుగా, మలిదశ తెలంగాణ పోరాటానికి మార్గదర్శిగా నిలిచిన ప్రొఫెసర్ జనార్ధన రావు తెలంగాణ సకల జనుల మనస్సుల్లో చెరగని ముద్ర వేశారు. అది నుంచీ ఆదర్శభావాలతో మెలిగిన ఆయన జీవితం, తొలి అనుబంధం ఆదివాసులతోనే. మలి అనుబంధం తెలంగాణ కోసం సాగింది. ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామంలో బియ్యాల కిషన్రావు, అంజనమ్మ, దంపతులకు 1955, అక్టోబర్ 12న జన్మించారు. బాల్యంలోనే జనార్ధన్ రావు కుటుంబం ఏజెన్సీ పాకాల కొత్తగూడెం మండలంలోని ఓటాయి గ్రామానికి వలస వెళ్ళడంతో ఆయన ఓటాయి వాసిగానే సుపరిచితుడు. పేద కుటుంబం, కష్ట నష్టాలు చదువుకు అడ్డం కాదంటూ తన పొరుగు గ్రామమైన సాధి రెడ్డిపల్లిలోని అశ్రమ గిరిజన పాఠశాలలో ఏడో తరగతి వరకు చదువుకున్నారు. పదవతరగతి నర్సంపేటలో, ఇంటర్ విద్య గోదావరిఖనిలో, డిగ్రీ వరంగల్ ఎల్బీ కళాశాలలో, పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎంఏ) కాకతీయ యూనివర్సిటీలో కొనసాగింది. చిన్ననాటి నుంచి తను ఏజెన్సీ గ్రామంలో నివసించడం మూలాన, ఆదివాసీలతో ఏర్పడిన అనుబంధంతో వారి సంప్రదాయ వారసత్వ జీవన విధానమును ఆకళింపు చేసుకున్నారు. మరోపక్క ఏజెన్సీవాసుల భూములు, అటవీ వనరులు పరాయీకరణ చెందడంతో ఆవేదన చెందారు. ఎలాంటి చైతన్యం లేని ఆదివాసీలకు చెందిన భూములు 1980లో 48 శాతం వలస గిరిజనేతరులు, పెత్తందార్లకు అన్యాక్రాంతమయ్యాయిఆ దశలో ఆదివాసీల భూ సమస్యలు, స్వయం పాలన ఉద్యమాలపై పరిశోధన చేసి వారి సంక్షేమానికి తోడ్పాలనే సంకల్పంతో కృషి చేశారు. బియ్యాల 1983లో కాకతీయ యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో తొలిసారిగా పార్ట్ టైం అధ్యాపకుడుగా చేరిన ఆయన ఆదివాసులపై లోతైన పరిశోధనలకు పూనుకున్నారు. ఆయన 'గిరిజన భూములు పరాయికరణ' అనే అంశంపై పరిశోధన చేసి 1985లో పీహెచ్. డి పట్టా పొందారు. తదనంతరం 1990 నుంచి ప్రొఫెసర్ గా పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్ లో ఆదివాసీ ఉద్యమాలు, 1/70 చట్టం, ఏజెన్సీ ప్రాంత గ్రామీణ సమస్యలపై దృష్టి పెడుతూ... అదివాసులపై పరిశోధన చేసిన తొలి గిరిజనేతర వ్యక్తి. సామాజిక స్పృహతో 82 జాతీయ సెమినార్ లలో పరిశోధనా పత్రాలు సమర్పించారు. అమెరికా, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాలలో జరిగిన 11 అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్నారు. "మట్టిపూలు", "ఆదివాసీ సమాజం సమస్యలు', 'ఆదివాసులు - స్వయంపాలన', 'భారతదేశంలో ప్రభుత్వం భూస్వామ్య రైతులు' అనే పుస్తకాలను, 42 వ్యాసాలను ప్రచురించారు. 1888 - 85 మధ్యకాలంలో, 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్' న్యూఢిల్లీ వారి పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా ఎంపికయ్యారు. ఆయన వివిధ జాతీయ స్థాయి పరిశోధనా అధ్యయన కమిటీలలో సభ్యులుగా ఉంటూ, జర్మనీ సామాజిక శాస్త్రవేత్తల సహకారంతో మూడవ ప్రపంచ దేశాల పాలనా వ్యవస్థ- అభివృద్ధి, గ్రామీణ గిరిజన తెగలు, అదివాసీ సమాజాల అధ్యయనం, దేశీయ వనరుల వినియోగం, వలస వాద సమకాలీన ప్రభుత్వ విధానాల విశ్లేషణ వంటి వాటిపై తన పరిశోధనా దృష్టిని సాదించారు. 2001 కాలంలో కాకతీయ యూనివర్సిటీలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం డీన్ గా నియమితులయ్యారు.

బియ్యాల మలిదశ తెలంగాణ ఉద్యమానికి తొలి సిద్ధాంతకర్తగా కీలక భూమిక పోషించారు. తెలంగాణలో జరుగుతున్న వివక్ష, అణచివేతల గురించి అనేక రచనలు చేశారు. అదే కాలంలో ప్రొఫెసర్ జయశంకర్ తో కలిసి అమెరికాలో జరిగిన తానా' సభల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి అసమానతలు ప్రాంతీయ అసమానతలపై ప్రసంగించి తెలంగాణ ఉద్యమానికి అంతర్జాతీయంగా సమ్మతిని కూడగట్టారు. సమైక్య రాష్ట్రంలో నీళ్లు- నియామకాలు పంపిణీల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని మొదటిసారిగా లేవనెత్తిన ఘనత జనార్దన్ రావుకు దక్కుతుంది. సమైక్యపాలనలో తెలంగాణకు ఇచ్చిన హామీలు, చేసుకున్న ఒప్పందాలు, ఎట్లా ఉల్లంఘించ బడ్డాయో ఎండగడుతూ... విద్యార్థులు, మేధావుల్లో ప్రచారం చేయడంలో ప్రొఫెసర్ జనార్దన్ రావుదే ప్రధాన భూమిక. జనార్ధనరావు ఒకరు తెలంగాణ కోరితే రాష్ట్రం ఏర్పడుతుందా? అన్న ప్రశ్నలను సైతం సంధించుకుని తన సహచరి ప్రొఫెసర్ రేవతి తోడ్పాటుతో ముందడుగు వేశారు. ఉద్యమాచరణలో ముందున్నారు. మూడుతరాల ప్రతినిధి కాళోజీ, ప్రొఫెసర్ జయశంకర్ తో సమఉజ్జీగా నిలిచి వారితో కలిసి ఉద్యమంలో పనిచేశారు. 2001లో 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టి. ఆర్. ఎస్) ఉద్యమ పార్టీ ఆవిర్భావంలో ఆయన కీలక పాత్ర పోషించారు. గౌరవ కేసీఆర్ తో కలిసి పార్టీ మేనిఫెస్టోను రూపొందించడంలో పాలుపంచుకున్నారు.

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి విషయంలో, ప్రజాపరిపాలన, శాంతిభద్రతల విషయంలోనూ ప్రభుత్వానికి ఆయన పలు సూచనలు చేశారు. 1999లో కన్నభిరామ్, ఎస్. ఆర్. శంకరన్ తదితరులతో కలిసి ప్రభుత్వం తరపున నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలనే ఎజెండా ముందుకు తెచ్చారు. ఆదివాసీలను చైతన్య వంతులను చేస్తూ ఆదివాసీ ఉద్యమంతో పాటుగా, తెలంగాణ ఉద్యమానికి జనార్ధనరావు ఎనలేని సేవలు చేశారు. బియ్యాల జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం తపన పడ్డారు. గిరిజనుల స్వయం పాలన కోసం రాజరికపు వ్యవస్థపై వీరోచితంగా పోరాడి నేలకొరిగిన 'సమ్మక్క- సారక్క జాతర జరుగుతున్న సమయంలో ప్రొఫెసర్ బియ్యాల జానార్ధన రావు 2002, ఫిబ్రవరి 27న ప్రకృతి ఒడిలో చేరిపోయారు. జనార్దన్ రావు ఉద్యమస్ఫూర్తి ఆదివాసీ గిరిజనుల గుండెల్లోనూ, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ సజీవంగా ఉంటుంది. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, ఉద్యమ కార్యకర్తగా, యావత్ తెలంగాణ ప్రజల మదిలో అనుక్షణం మెదులుతూనే ఉంటారు.

## నామినేటెడ్ పదవుల్లో ముదిరాజులకు ప్రాధాన్యం ఇవ్వాలి



జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విటల్ ముదిరాజ్

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివారం ఎల్లారెడ్డి ముదిరాజ్ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు దుద్దుల సాయిరాం అధ్యక్షతన ముదిరాజ్ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు భట్టు విటల్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలు ముదిరాజులను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నాయని, ముదిరాజులకు నామినేటెడ్ పోస్టుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల్లో రాజకీయ పార్టీలు అలసత్వం వహిస్తున్నాయని, రాజకీయ పార్టీలకు తమ ధోరణి మార్చుకోవాలని, లేని పరిస్థితిలో ముదిరాజులు రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు గుర్తించి సొసైటీ చైర్మన్లు కానీ, మండల అధ్యక్షులు కానీ, మార్కెట్ కమిటీ చైర్మన్లుగా ముదిరాజులను నియమించాలని ఆయా పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ముదిరాజులకు నామినేటెడ్ పదవులు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజకీయ పార్టీలను హెచ్చరించారు. అధికార పార్టీ నాయకులు చొరవ చూపి నామినేటెడ్ పదవుల్లో ముదిరాజులకు అవకాశం కల్పించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మేమెంటో సత్తా చూపిస్తామని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో మండల స్థాయి నామినేటెడ్ పోస్టులు కానీ, జిల్లా స్థాయి పోస్టులు కానీ ఇవ్వటం లేదని, ఆయా రాజకీయ పార్టీలు ముదిరాజులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాయని, ముదిరాజ్ లపై రాజకీయ కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. ముదిరాజులపై కుట్ర చేస్తున్న రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, జక్కుల సంతోష్ కుమార్, మర్రి బాలకిషన్, మర్రి ప్రకాష్, గంట సాయిలు, భాస్కర్, ప్రవీణ్, వ్యాస కిష్టయ్య, నర్సిబోయిన రాజు, గోనె మహేందర్, జక్కుల అశోక్, పరంధాములు, సాయిలు, నీల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి మహాధర్నాలో పాల్గొనేందుకు ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఢిల్లీలో ఇండియా కూటమి ధర్నా

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ఇండియా కూటమి డిమాండ్

'ఓట్ బచావో.. దేశ్ బచావో' నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం

కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాస్వామికవాదులు, మేధావులు భాగస్వాములు కావాలని పిలుపు



**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల సంరక్షణ,సార్ ను రద్దు చేసి, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్ తో ఇండియా కూటమి ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో నిర్వహించనున్న మహాధర్నాలో పాల్గొనేందుకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆదివారం సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీకి బయలుదేరారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సార్ ) ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఈ మహాధర్నాకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఇండియా కూటమి నాయకులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంతో పాటు ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ఆ హక్కుకు ఎలాంటి భంగం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సార్ పేరుతో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరుగుతున్నాయని, ఓటు హక్కులకు విఘాతం కలిగించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇలాంటి పరిణామాలను ప్రజాస్వామ్యవాదులంతా తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేయాలని అర్హులైన ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. ఓట్ బచావో.. దేశ్ బచావో'లినినాదంతో చేపడుతున్న ఈ మహాధర్నా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సాగిస్తున్న పోరాటంలో కీలకమైనదని భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగేలా చర్యలు తీసుకోవాలని, ఈ అంశంపై నైతిక బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ఇండియా కూటమి డిమాండ్ చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని ఆయన కోరారు..

## రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

తాసిల్దార్ ఉమలత

ఏవో భాను శ్రీ , ఏఈఓ రాకేష్ మినుకుల

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో సోమవారంమధ్యాహ్నం 1:00 గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఉద్దేశించి నిర్వహించనున్న "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరుకానున్నారు. ప్రస్తుత ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రబీ సీజన్లో పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ, అనువైన పంటల ఎంపిక, సాగు మరియు యాజమాన్య పద్ధతులపై ఈ కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించనున్నారు.




## గడ్కోల్ గ్రామంలో ఘనంగా దుర్గమ్మ నవరాత్రుల వేడుకలు



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో దుర్గమ్మ నవరాత్రి వేడుకలు నిర్వహించారు మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో దేవిని అలంకరించి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్ర లతా శంకర్, దేవాదాయ శాఖ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు

## జేపీ కాలనీలో కొలువుదీరిన దుర్గమ్మ



**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 11** ముప్కాల్ మండల కేంద్రంలోని జయప్రకాష్ కాలనీలో జేపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారం భమయ్యాయి. స్థానిక మర్రిచెట్టు దేవస్థానం నుంచి జేపీ కాలనీలోని దుర్గామాత మండపం వరకు అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సుమారు 150 మంది మహిళలు, పురుషులు మాలధారణ చేసి అమ్మవారి సేవలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లింగన్న, రఘు, రమేష్, రామ్రాజ్, ఉమేష్, గణేష్,రమణ నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ గ్రామంలో 'విజిఎస్' సామాజిక తనిఖీ గ్రామసభ



సర్పంచ్ శ్రీమతి వి. రమణ సురేష్ అధ్యక్షతన సమావేశం

అభివృద్ధి పనులు, చేయూత పెన్షన్లపై క్షుణ్ణంగా చర్చ

**మద్నూర్ అక్టోబర్ 11:( ప్రజా జ్యోతి )**జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీమతి వి. రమణ సురేష్ అధ్యక్షతన వి.జి.ఎస్ (VGS) సోషల్ ఆడిటింగ్ సామాజిక గ్రామసభ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సభలో 2025--2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వి.జి.ఎస్ నిధుల కింద గ్రామంలో చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో క్షుణ్ణంగా చర్చించారు. పనుల నాణ్యత, నిధుల వినియోగాన్ని సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. అనంతరం గ్రామంలో అర్హులకు చేయూత పెన్షన్లు సరిగ్గా అందుతున్నాయా లేదా అనే అంశంపై గ్రామసభలో ప్రత్యేకంగా చర్చించారు. లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వి.జి.ఎస్. ఎస్ఆర్పి (SRP) గంగరాజు, డిఆర్పి (DRP) నరసింహులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి భరద్వాజ్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, ఉప సర్పంచ్ బి. అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సభలో వార్డు సభ్యులు కె. మల్లు గౌండ, ఎం. సంగ్రామ్, ఎం. నాగనాథ్, ఎల్. బీరుగొండతో పాటు ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు పక్కకు ఒరిగిన లారీ



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 11** కామారెడ్డి నుండి ఎల్లారెడ్డి వైపు వెళ్తున్న ఓ లారీ లింగంపేట మండలం బూరుగిద్ద శివారులో డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో జరిగింది, తర్వాత డ్రైవర్ సమయస్ఫూర్తి, చాకచక్యంగా, వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది మలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడం వల్ల తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగలేదు.

# సుద్దులం సర్పంచ్ భర్తపై కేసు నమోదు






చిన్న రెడ్డి తలపై కుర్చీతో దాడి.. తీవ్ర రక్తస్రావం

**పని మానేస్తానన్నందుకే దాడి చేశాడని బాధితుడి ఆరోపణ**

**రక్తాన్ని కుటుంబ సభ్యులు శుభ్రం చేశారంటూ వెల్లడి**

**ఊరు దాటితే చంపేస్తానని బెదిరించాడని బాధితుడి ఆవేదన...**

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )/ డిచ్‌పల్లి, అక్టోబరు 11:** వ్యవసాయ పనులు మానేస్తానని చెప్పినందుకు చిన్న రెడ్డి పై సుద్దులం సర్పంచ్ భర్త తీనేటి లక్ష్మణ్‌రెడ్డి కుర్చీతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. తలపై బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమైందని, మోకాళ్లపై కూడా దాడి చేయడంతో వాపు వచ్చిందని బాధితుడు చిన్నారెడ్డి డిచ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన సుద్దులం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

**పని మానేస్తానన్నందుకే దాడి**

**బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..**

నిర్మల్ జిల్లా భైంసా మండలం కాంబోలు గ్రామానికి చెందిన చిన్నారెడ్డి నాలుగు నెలల క్రితం సుద్దులం గ్రామానికి చెందిన తీనేటి లక్ష్మణ్‌రెడ్డి వద్ద వ్యవసాయ పనులు చేసేందుకు కుదిరాడు. అయితే కొంతకాలంగా తనకు సరిగా భోజనం పెట్టడం లేదని, ఇకపై వ్యవసాయ పనులు చేయలేనని చెప్పినట్లు బాధితుడు పేర్కొన్నాడు. దీంతో లక్ష్మణ్‌రెడ్డి తన నివాసానికి పిలిపించి చంపేస్తానని బెదిరించండని తెలిపాడు.

**కుర్చీతో తలపై దాడి.. రక్తస్రావం**

పని ఎందుకు మానేస్తున్నావంటూ దూషిస్తూ, సుద్దులం గ్రామం దాటి వెళ్తే చంపేస్తానని బెదిరించాడని చిన్నారెడ్డి ఆరోపించాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న కుర్చీని తీసుకుని తన తల కుడివైపు బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమైందని, మోకాళ్లపై కూడా కొట్టడంతో వాపు వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. తలకు గాయమై రక్తం కారుతున్న సమయంలో లక్ష్మణ్‌రెడ్డి తల్లి, అక్క, భార్య కలిసి రక్తాన్ని శుభ్రం చేశారని బాధితుడు ఆరోపించాడు. అక్కడే ఉన్న మాజీ సర్పంచ్ వెంకటేశ్ తనకు సహాయం చేయలేదని వాపోయాడు. డిచ్పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అనంతరం నిజామాబాద్ లోని గవర్నమెంట్ హాస్పిటల్లో చూయించుకున్నానని తన తలకు గాయం కలిగి రక్తస్రావం జరగడంతో అక్కడి వైద్యులు చికిత్స చేసి గాయానికి మూడు స్టిచ్చేస్ (కుట్లు) వేశారని ఆయన తెలిపారు.

**పోలీసుల వద్దకు వెళ్లకుండా బెదిరింపులు?**

దాడి అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, ఊరు దాటితే చంపేస్తానని లక్ష్మణ్‌రెడ్డి బెదిరించినట్లు చిన్నారెడ్డి ఆరోపించాడు. భయంతో గ్రామం నుంచి బయటకు వచ్చి, మార్గమధ్యంలో గుర్తుతెలియని వ్యక్తి వాహనంపై లిఫ్ట్ తీసుకుని డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నానని తెలిపాడు. అక్కడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించాడు.

**ప్రాణభయం ఉందంటున్న బాధితుడు**

ప్రస్తుతం తల తిరుగుతోందని, ఆరోగ్యం బాగాలేదని చిన్నారెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. తనపై దాడి చేసిన వ్యక్తి నుంచి ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించడంతో పాటు ఘటనపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపాడు. ప్రజాప్రతినిధి కుటుంబానికి చెందిన వ్యక్తిపై ఇలాంటి ఆరోపణలు రావడం స్థానికంగా చర్చకు దారితీసింది.

# ఇందల్వాయిలో ఆధ్యాత్మిక శోభ: వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు





ఒకేసారి 110 మంది భక్తుల మాలధారణ..

భక్తిపారవశ్యంలో ఇందల్వాయి గ్రామం

**ఇందల్వాయి, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన ఇందల్వాయి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక చైతన్యంతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల శుభసందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో గురుస్వాముల పర్యవేక్షణలో ఆధ్యాత్మిక వాతావరణంలో భారీ మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 110 మంది భక్తులు ఒకేసారి నిష్ఠతో మాలధారణ చేశారు.

**శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు**

మాలధారణ సందర్భంగా ఉదయం నుంచే ఆలయంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం, విశేష ద్రవ్యాలతో అభిషేకాలు మరియు రక్షాబంధన మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల మధ్య గురుస్వాములు భక్తులకు మాలధారణ చేయించి దీక్షా నియమాలను ఉపదేశించారు. మాలధరించిన స్వాముల భక్తి నినాదాలు, జైకారాలతో ఇందల్వాయి గ్రామం ఆధ్యాత్మిక శోభతో మైమరిచిపోయింది.

**తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు**

ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరియు గురుస్వాములు మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాల కాలంలో ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, కుంకుమార్చనలు, సహస్రనామ పారాయణలు, చండీ హోమం మరియు సంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. అలాగే ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు, మాలధారణ స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా విశేష అన్నదాన కార్యక్రమం మరియు విజయదశమి రోజున ఊరేగింపు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గురుస్వాములు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ప్రభుత్వ పథకాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలి



తెలంగాణ సిక్కు సొసైటీ ఆరోగ్య శిబిరంలో ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హులైన పేదలు దరఖాస్తులు చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. తెలంగాణ సిక్కు సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పొందేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పేదలైన సిక్కులకు ఇల్లు అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఆరోగ్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేదలకు ఇలాంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. అందరూ ఐక్యమత్యంతో ఉంటూ ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సిక్కు సొసైటీ అధ్యక్షురాలు తేజ్ దీప్ కౌర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దర్శన్ సింగ్ సోకి, బీజేపీ కార్పొరేటర్ మఠం పవన్, పవన్ ముందడ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోల్ ఎల్లమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తుల విధ్వంసం





**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో మృతి తెలియని వ్యక్తులు విధ్వంసానికి పాల్పడ్డారు అర్ధరాత్రి సమయంలో ఆలయం ఎదుట ఉన్న విగ్రహం చేతిని ద్వంసం చేశారు హుండీ తాళం పగలకొట్టడానికి ప్రయత్నించి విఫలమయ్యారని ఆలయం వెనకాల ఉన్న పెద్ద కనకయ్య సైకిల్ ను ఎత్తుకెళ్లారని గౌడ సంఘం సభ్యులు గ్రామస్తులు పేర్కొన్నారు



# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఇందల్వాయి జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక



**ఇందల్వాయి, అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి ):** మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఈనెల 11, 12, 13 తేదీలలో నిర్వహించనున్న 45వ జూనియర్ బాయ్స్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్కు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఇందల్వాయి పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన విశాల్, సతీష్, సాత్విక్, గణశ్యామ్ అనే క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్ తెలిపారు. హెచ్ఎం, ఉపాధ్యాయుల అభినందనలురాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..



**పలు మండపాల్లో కొలువుదీరిన దుర్గామాతలు**

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, అక్టోబర్11:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రం ఏర్గట్లలో పలు ప్రాంతాల్లో దుర్గామాత విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక మండపాల్లో కొలువుదీర్చి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో భక్తి సందడి నెలకొనగా, మహిళలు, యువకులు, భక్తులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలో సార్వజనిక దుర్గా మండలి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద, ముదిరాజ్ శక్తి సేన ఆధ్వర్యంలో శివాలయం వద్ద, ముదిరాజ్ యువకుల ఆధ్వర్యంలో పెద్దమ్మ దేవాలయం వద్ద దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు భక్తులు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆయా మండపాల్లో అమ్మవార్లను అందంగా అలంకరించి కొలువుదీర్చి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గా మాలధారణ చేసిన స్వాములు, భక్తులు అమ్మవార్ల ఊరేగింపులో పాల్గొనగా, గ్రామ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వాయిద్యాల మోతలు, టపాసుల శబ్దాల నడుమ "దుర్గా మాతాకీ జై.. భవానీ మాతాకీ జై" అంటూ భక్తులు చేసిన నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

వివిధ మండపాల్లో కొలువుదీరిన దుర్గామాతలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ మహిళలు, యువకులు, దుర్గా మాలధారణ చేసిన స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాలధారణ తో శబరిమలకు మహా పాదయాత్ర



**ఏర్గట్లలో ఏడుగురు స్వాములకు మాలధారణ చేసిన ఆలయ అర్చకులు**

**ప్రజా జ్యోతి,ఏర్గట్ల, అక్టోబర్ 11:** ఏర్గట్ల మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం ఏడుగురు అయ్యప్ప స్వాములకు మాలధారణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు రాకేష్ శర్మ స్వాములకు మాలధారణ చేసి అయ్యప్ప దీక్షను ప్రారంభించారు. గురుస్వామి పోతుగంటి రాజేంద్ర ఆధ్వర్యంలో శబరిమలకు మహాపాదయాత్ర చేపట్టేందుకు స్వాములు సిద్ధమయ్యారు. ఈ యాత్రలో ఏర్గట్లకు చెందిన సున్నపు రవి స్వామి, దండవోయిన సదానంద్ స్వామితో పాటు ఇబ్రహీంపట్నంకు చెందిన లింబాద్రి స్వామి, ఇంద్రగౌడ్ స్వామి, నర్సాగౌడ్ స్వామి, రమేష్ స్వాములు పాల్గొంటున్నారు. శబరిమల మహాపాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా సాగాలని, స్వాములందరూ క్షేమంగా యాత్రను పూర్తి చేసుకుని అయ్యప్పస్వామి దర్శనం చేసుకోవాలని ఏర్గట్ల శ్రీ అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహాపాదయాత్ర చేపడుతున్న స్వాములకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

**275 మంది లబ్ధిదారులకు రూ. 2.75 కోట్లకు పైగా ఆర్థిక సాయం**

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని, ఆడబిడ్డల వివాహాలు పేద కుటుంబాలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 275 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ. 2,75,31,900 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాదీ ముబారక్ పథకం కింద 149 మంది లబ్ధిదారులకు రూ. 1,49,17,284, కళ్యాణ లక్ష్మి పథకం కింద 126 మంది లబ్ధిదారులకు రూ. 1,26,14,616 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ రెండు పథకాల ద్వారా మొత్తం 275 మంది లబ్ధిదారులకు రూ. 2,75,31,900 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టిందని షబ్బీర్ అలీ





పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**తులం బంగారం ఇవ్వాల్సిందే :**
**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ పథకంపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని, పథకం నిలిపివేస్తారనే పుకార్లు వస్తున్నాయన్నా రు. దీనిపై అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధు లు స్పష్టత ఇవ్వాలన్నా రు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్స రాలు కావస్తుందని, కనీసం హామీ ఇచ్చిన సమయంలో ఉన్న ధరకే బంగారం ఇవ్వాలన్నారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు నమోదు చేసుకున్న లబ్ధిదారులకు తొందరగా అందజేయాలని సూచించారు. మొత్తం 275 మంది లబ్ధిదారులకు 2.75 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమం లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,నూడా చైర్మన్ కేశ వేణు, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మఠం పవన్, జగదీష్ కులకర్ణి, న్యాలం సునీత రాజు, బంటు ప్రీతి ప్రవీణ్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, నాయకులు పంచరెడ్డి శ్యామ్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గానవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

**భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలి**

**పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్**

**కామారెడ్డి, రూరల్ అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఉత్సవాల నిర్వాహకులకు సూచించారు. పండుగల సమయంలో భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఆదివారం కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో దేవి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎస్పీ మధుసూదన్‌తో పాటు పట్టణ ఇన్‌స్పెక్టర్ నరహరి పాల్గొని ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ, ఇటీవల కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరిస్తూ ప్రశాంతంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అందరూ సమన్వయంతో వ్యవహరించారని తెలిపారు.





ముఖ్యంగా డీజేలకు బదులుగా డప్పు చప్పుళ్లతో ఉత్సవాలు నిర్వహించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో రానున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను కూడా ప్రశాంతంగా నిర్వహిం చుకోవాలని సూచించారు.

**పోలీసులకు సహకరించాలి**

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించేలా ఉండాలని డీఎస్పీ పేర్కొన్నారు. ఉత్సవాల నిర్వహణలో నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని తెలిపారు. పండుగల సమయంలో భక్తులు, ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ సోదరభావంతో వ్యవహరించాలని కోరారు. ఉత్సవాల నిర్వహణలో పోలీసు శాఖకు సహకరించడం ద్వారా అందరూ కలిసి ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను గౌరవిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం**

పండుగల సమయంలో శాంతిభద్రతలను కాపాడటం పోలీసు శాఖతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని డీఎస్పీ పేర్కొన్నారు. ఉత్సవాల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, పోలీసుల సూచనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. భక్తిశ్రద్ధలకు పెద్దపీట వేస్తూ, సంప్రదాయబద్ధంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో దేవి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో ఘనంగా ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ**

**ఆర్యవైశ్య మహిళల ఆటపాటలతో సందడిగా వేడుకలు**

**పట్టణ ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కామారెడ్డి పట్టణంలోని గాంధీనగర్‌లో ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను సంఘం సభ్యులు, మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. దీంతో గాంధీనగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వాసవి సేవాదళ్ అధ్యక్షులు మహంకాళి విజయ్, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ రీజినల్ చైర్మన్ గౌరీ శంకర్, పాతశివ కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, కుటుంబాల మధ్య ఆత్మీయతకు, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని సూచించారు. పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ ప్రజలందరికీ ముందస్తుగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**మహిళల భాగస్వామ్యంతో సందడిగా వేడుకలు**

ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ సంబరాలు





చేసుకున్నారు. పండుగ ప్రాధాన్యతను చాటుతూ మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి రమణ, ప్రధాన కార్యదర్శి నంగునూరి వెంకటేశం, ఉపాధ్యక్షులు ఎనిశెట్టి శ్రీనివాస్, ఎర్రం నాగరాజు, వెంకటరాజు, సహాయ కార్యదర్శులు బాలరాజు, మురికి రాజు, తృప్తి అనిల్, పాత ధర్మరాజు, లాబిశెట్టి శ్రీనివాస్, దోమకొండ రామకోటి, పసునూరి వెంకటరాజుతో పాటు సంఘం సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

# ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా కీళ్ల ఆరోగ్యంపై అవగాహన కల్పించిన మెడికవర్ వైద్యులు




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్‌కు చెందిన ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ మణిదీప్ రెడ్డి, డాక్టర్ దీపక్ కీళ్ల వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆదివారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్థరైటిస్ అనేది కీళ్లలో నొప్పి, వాపు, బిగుతుదనం, కదలికల్లో ఇబ్బందులకు కారణమయ్యే వ్యాధి అని తెలిపారు. వయస్సు పెరగడం, అధిక బరువు, కొన్ని రకాల కీళ్ల వ్యాధుల కారణంగా ఈ సమస్యలు తలెత్తవచ్చని వివరించారు. కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ మణిదీప్ రెడ్డి సూచించారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా నొప్పిని తగ్గించుకోవడంతో పాటు కీళ్ల పనితీరును మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. డాక్టర్ దీపక్ మాట్లాడుతూ, కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమం తప్పకుండా తగిన వ్యాయామం చేయడం, శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనలను పాటించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కీళ్ల నొప్పులు ఎక్కువ కాలం కొనసాగితే సొంత వైద్యం చేసుకోకుండా ఆర్థోపెడిక్ నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఆర్థరైటిస్ సమస్య ప్రతి ఒక్కరిలో ఒకే విధంగా ఉండదని, వ్యాధి రకాన్ని బట్టి చికిత్స విధానం మారుతుందని వైద్యులు తెలిపారు. అవసరాన్ని బట్టి మందులు, ఫిజియోథెరపీ, ఇతర ఆధునిక చికిత్సా విధానాలతో రోగులకు ఉపశమనం కల్పించవచ్చని వివరించారు. సోమవారం, అక్టోబర్ 12న మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్‌లో ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ మరియు ఎక్స్‌రే స్క్రీనింగ్ అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ మణిదీప్ రెడ్డి, డాక్టర్ దీపక్ సూచించారు. ప్రజలు కీళ్ల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకొని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# దేవునిపల్లి పాఠశాల పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనం




**25 ఏళ్ల తర్వాత ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు**

**గురువులను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపిన పూర్వ విద్యార్థులు**

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)**కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001--2002 సంవత్సరాల్లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. సుమారు 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి, పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం, పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం, తమ జీవిత ప్రయాణంలోని అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకోవడంతో సమ్మేళనం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించడం తమ జీవితాల్లో ఎంతో కీలకమైన మలుపుగా నిలిచిందని పేర్కొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు అందించిన విద్యాబోధన, క్రమశిక్షణ, విలువలు తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేశాయని తెలిపారు. పాఠశాలలో నేర్చుకున్న విద్య, క్రమశిక్షణ, పట్టుదలతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

**వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు**

ఒకప్పుడు ఇదే పాఠశాలలో విద్యార్థులుగా చదువుకున్న తమలో చాలామంది నేడు వివిధ రంగాల్లో స్థిరపడటం గర్వకారణమని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లతో పాటు ఇతర వృత్తుల్లో రాణిస్తూ తమ కుటుంబాలకు, సమాజానికి సేవలందిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశలో ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు, చూపిన మార్గదర్శకత్వం తమ విజయాలకు ఎంతో దోహదపడ్డాయని గుర్తుచేసుకున్నారు. పాఠశాల విద్య జీవితానికి పునాది అని, ఆ పునాదిని బలంగా నిర్మించిన గురువుల సేవలను ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు. తమకు అక్షరజ్ఞానం అందించి, మంచి మార్గంలో నడిపించి, ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించిన ఉపాధ్యాయులందరికీ తమ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**మధుర జ్ఞాపకాలతో ఆత్మీయ కలయిక**

సిల్వర్ జూబ్లీ సమ్మేళనం సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల అనుభవాలను గుర్తుచేసుకున్నారు. తరగతి గదుల్లో గడిపిన సమయం, స్నేహితులతో కలిసి చేసిన అల్లరి, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు, పాఠశాలలో జరిగిన కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా ముచ్చటించుకున్నారు. చదువుకున్న రోజుల్లో ఏర్పడిన స్నేహబంధాలు కాలం గడిచినా చెక్కుచెదరకుండా ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి సమ్మేళనాలు పాత స్నేహాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల పట్ల గౌరవాన్ని, గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకుంటూ స్నేహబంధాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనంలో లింగం, నర్సింలు, రామకృష్ణ, రాజు, మీసాల రవికుమార్, సురేష్, నరేష్, కృష్ణస్వామి, రవి, రజిత, సరిత, కళావతి, జయంతి, వరలక్ష్మి, ప్రమీల, పద్మ, శ్యామల తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవునిపల్లిలో దుర్గామాతకు ఆగమనం మంగళహారతులు

బోనాలతో అమ్మవారికి ఆహ్వానం ప్రధాన వీధుల గుండా దుర్గామాత విగ్రహం ఊరేగింపు





**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో ఘన స్వాగతం పలికారు. చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళహారతులు, బోనాలతో అమ్మవారికి స్వాగతం పలికారు. దీంతో దేవునిపల్లిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**మంగళహారతులు, బోనాలతో భక్తుల సందడి**

దుర్గామాత విగ్రహం గ్రామానికి చేరుకున్న సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా మంగళహారతులు ఇచ్చి, బోనాలు సమర్పిస్తూ అమ్మవారిని భక్తితో ఆహ్వానించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. అమ్మవారి రాకతో భక్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

**ప్రధాన వీధుల గుండా అమ్మవారి ఊరేగింపు**

దుర్గామాత విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్ఠించారు. అనంతరం అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చేలా అలంకరించారు. అమ్మవారి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ ప్రజలు, మహిళలు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి స్వాగతం పలికారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గామాత ఆశీస్సులు పొందారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాలు, మంగళహారతులతో దేవునిపల్లిలో దుర్గామాతకు స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఇస్రోజీవాడిలో వైభవంగా దుర్గామాత ఉత్సవాలు!

దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నాలుగో వార్షికోత్సవం
తొమ్మిది రోజుల పాటు తొమ్మిది అవతారాల్లో దర్శనమివ్వనున్న అమ్మవారు
భక్తిశ్రద్ధలతో దుర్గామాత మండపం ఆగమనం, ప్రతిష్ఠాపన

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసేలా దుర్గామాత మండపం ఆగమనం, ప్రతిష్ఠాపన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారు వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, నవరాత్రి వేడుకలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**రోజుకో అవతారం..**

**తొమ్మిది రోజులు ఆధ్యాత్మిక వైభవం!**

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా అమ్మవారు ప్రతిరోజూ ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. నవరాత్రులలో తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని తొమ్మిది రూపాల్లో పూజించడం విశేషం. మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చే రోజుల్లో ఉత్సవ సంప్రదాయానికి అనుగుణంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ప్రతి రోజు అమ్మవారి అలంకరణ, పూజా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించనున్నాయి. అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు మండపాన్ని సందర్శించి పూజల్లో పాల్గొననున్నారు.

**నాలుగో వార్షికోత్సవానికి ఘనమైన ఏర్పాట్లు**

దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఇస్రోజీవాడి గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే దుర్గామాత ఉత్సవాలు భక్తుల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఈ ఏడాది నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సమితి సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారి మండపాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, భక్తులకు అనుకూలంగా పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారి ప్రత్యేక అలంకరణలు, పూజలు భక్తులను ఆకట్టుకోనున్నాయి. గ్రామంలోని ప్రజలు, యువకులు ఉత్సవాల్లో భాగస్వాములవుతూ వేడుకలను విజయవంతం చేసేందుకు తమవంతు సహకారం అందిస్తున్నారు. అమ్మవారి నామస్మరణతో తొమ్మిది రోజుల పాటు గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొననుంది.

**భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా నవరాత్రి వేడుకలు**

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా గ్రామ ప్రజలందరినీ ఒకచోట చేర్చే ఆధ్యాత్మిక వేడుకలుగా నిలుస్తున్నాయి. భక్తి, ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ఈ ఉత్సవాలు దోహదపడుతున్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని ఒక్కో అవతారంలో దర్శించుకునే అవకాశం ఉండటంతో భక్తుల్లో ప్రత్యేక



ఉత్సాహం నెలకొంది. ప్రతి రోజు అమ్మవారి అలంకరణను దర్శించుకుని పూజలు నిర్వహించేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు.

**ఉత్సవాల విజయవంతానికి సమితి సభ్యుల కృషి**

దుర్గ సేవా సమితి అధ్యక్షుడు లోకోటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు మానేటి ప్రతాప్‌తో పాటు సభ్యులు వినీత్, తేజ, శ్రీకాంత్ తదితరులు ఉత్సవాల నిర్వహణను పర్యవేక్షిస్తూ విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇస్రోజీవాడిలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తూ, ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి. రోజుకో అవతారంలో దర్శనమివ్వనున్న జగన్మాతను దర్శించుకుని ఆశీస్సులు పొందేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి

## ప్రారంభానికి నోచుకోని ఆరోగ్య ఉపకేంద్రం!

రెండేళ్లుగా నిరుపయోగంగా భవనం.. ప్రజలకు అందని వైద్య సేవలు
గోడలకు పగుళ్లు.. చుట్టూ పిచ్చిమొక్కలు.. మూలనపడ్డ బాడీ ఫ్రీజర్
ప్రజాప్రతినిధులదా.. అధికారులదా నిర్లక్ష్యం?

**కాసిపేట :** గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభానికి నోచుకోవడం లేదు. కాసిపేట గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నిర్మించిన ఈ భవనం పూర్తయి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభానికి ముందే భవనం గోడలకు పగుళ్లు ఏర్పడడం, పరిసరాల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోవడం నిర్మాణం, నిర్వహణపై పలు ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిందే!**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ఆరోగ్య ఉపకేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. గర్భిణులకు వైద్య పరీక్షలు, చిన్నారులకు టీకాలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు, ప్రాథమిక వైద్య సేవలు ప్రజలకు చేరువ కావాల్సి ఉంది. అయితే కాసిపేటలో ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం కాకపోవడంతో స్థానికులు వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**మూలనపడ్డ విలువైన పరికరం**

ఉపకేంద్రం కోసం సమకూర్చిన విలువైన బాడీ ఫ్రీజర్ సైతం మూలన పడిపోయింది. భవనం ప్రారంభం కాకపోవడంతో ఈ పరికరం ప్రజలకు ఉపయోగపడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనాన్ని సకాలంలో ప్రారంభించి ఉంటే ప్రజలకు వైద్య సేవలు అందడంతో పాటు పరికరాలు కూడా సద్వినియోగమయ్యేవని అభిప్రాయపడుతున్నారు.

**అధికారులు స్పందించాలి**

ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడానికి కారణాలేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి భవనాన్ని పరిశీలించాలని, గోడలకు ఏర్పడిన పగుళ్లపై విచారణ జరిపించాలని కోరుతున్నారు. అవసరమైన మరమ్మతులు చేపట్టి, వైద్య సిబ్బందిని నియమించి ఉపకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాధనంతో నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉండకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఉపకేంద్రాన్ని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, కొడప అనంతరావు, రాయిసెంటర్ మేటి ఆదివాసీ నాయకుడు, సామాజిక కార్యకర్తలు, శిలోజు మురళి, సిరాజ్ ఖాన్, బుగ్గగూడెం ఉపసర్పంచ్ మెంద్రపు రాజయ్య, వార్డు సభ్యుడు నిచ్చకొల్ల శంకర్, టీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి సోదారి సురేష్, కాంగ్రెస్ యువజన నాయకుడు భూక్యా తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాలెగూడలో దండారి దీపావళి దర్బార్‌కు సన్నాహాలు

**ఆదివాసీ సంప్రదాయానికి ప్రతీకగా గుస్సాడి నృత్యాలు**

**కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సాలెగూడలో ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎత్మసూర్ దండారి దీపావళి దర్బార్ వేడుకలకు కళాకారులు సన్నాహాలు చేస్తున్నారు. డప్పుల మోతలు, గుస్సాడి నృత్యాలతో పండుగను వైభవంగా నిర్వహించేందుకు చిన్నాపెద్దా తేడా లేకుండా గ్రామస్థులు సమాయత్తమవుతున్నారు. ఆదివాసీ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే దండారి పండుగ ముఖ్య ఉద్దేశమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. చదువుతో పాటు తమ పూర్వీకుల నుంచి వస్తున్న కళలను కాపాడుకోవడం, ఒకరినొకరు గౌరవించుకోవడం ఈ వేడుకల ప్రత్యేకతగా నిలుస్తున్నాయి. సూర్యవంశీ రాజ్‌గోండ్ సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే ఈ ఉత్సవాలు గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని వారు తెలిపారు.

## ఇస్రోజీవాడిలో వైభవంగా దుర్గామాత ఉత్సవాలు!





బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు
తొమ్మిది రోజుల పాటు వివిధ అవతారాల్లో దుర్గామాత దర్శనం
గ్రామంలో నెలకొన్న పండుగ వాతావరణం

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గామాత సేవా సమితి వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధిస్తూ గ్రామస్తులు ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. అమ్మవారి ప్రతిష్ఠాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనంనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు దుర్గామాత బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం గ్రామస్తులు, మహిళలు, యువకులు భక్తిశ్రద్ధలతో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించనున్నారు. ప్రతిరోజూ అమ్మవారిని ఒక్కో అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ తొమ్మిది రోజుల పాటు గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తి భావంతో కూడిన పూజలు కొనసాగనున్నాయి. అమ్మవారి ఉత్సవాల నేపథ్యంలో ఇస్రోజీవాడి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

**ఉత్సవాల నిర్వహణలో సేవా సమితి సభ్యులు**

ఈ కార్యక్రమంలో దుర్గామాత సేవా సమితి అధ్యక్షులు కొత్త శేఖర్, ఉపాధ్యక్షులు బండి రాజశేఖర్, కోశాధికారి కొప్పుల రాకేష్, కార్యదర్శి గైని నవీన్‌తో పాటు కొత్త రాజు, కొత్త శంకర్, విఘ్నేష్, శ్రీకాంత్, అశోక్ దుర్గామాత సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సమితి సభ్యులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రామస్తుల సహకారంతో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.

## కిష్టాపూర్‌లో భక్తిశ్రద్ధలతో దుర్గామాత మాలధారణలు



తొమ్మిది రోజులపాటు భవానీమాత దీక్షలు

**బీర్కూర్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దుర్గామాత మాలధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు భవానీమాత మాలలు ధరించి దీక్షను స్వీకరించారు. దుర్గామాతపై అపారమైన భక్తి విశ్వాసాలతో మాలధారణ చేసిన భక్తులు తొమ్మిది రోజులపాటు నియమ నిష్ఠలతో దీక్షను కొనసాగిస్తూ అమ్మవారిని పూజిస్తామని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా భవానీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో గడుపుతామని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మాలధారణ కార్యక్రమంతో కిష్టాపూర్ గ్రామంలో భక్తి భావం వెల్లివిరిసింది.

## తడి హిప్పర్గ.దుర్గామాతకు ఆగమనం మంగళహారతులు





, బోనాలతో అమ్మవారికి ఆహ్వానం ప్రధాన వీధుల గుండా దుర్గామాత విగ్రహం ఊరేగింపు

**మద్నూర్ అక్టోబర్ 11: ( ప్రజా జ్యోతి )** తడి హిప్పర్గ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళహారతులు, బోనాలతో అమ్మవారికి స్వాగతం పలికారు. దీంతో దేవునిపల్లిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మంగళహారతులు, బోనాలతో భక్తుల సందడి దుర్గామాత విగ్రహం గ్రామానికి చేరుకున్న సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా మంగళహారతులు ఇచ్చి, బోనాలు సమర్పిస్తూ అమ్మవారిని భక్తితో ఆహ్వానించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. అమ్మవారి రాకతో భక్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ప్రధాన వీధుల గుండా అమ్మవారి ఊరేగింపు దుర్గామాత విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్ఠించారు. అనంతరం అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చేలా అలంకరించారు. అమ్మవారి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ ప్రజలు, మహిళలు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి స్వాగతం పలికారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గామాత ఆశీస్సులు పొందారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాలు, మంగళహారతులతో దేవునిపల్లిలో దుర్గామాతకు స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## మెడికల్ హెల్త్ క్యాంపు ప్రారంభించిన జనసేన నాయకులు: ముమ్మరెడి ప్రేమ కుమార్

**కూకట్పల్లి :** కూకట్ పల్లి నియోజకవర్గం గాయత్రి నగర్ డివిజన్ వేవేకానంద నగర్ రాయల్ ఓక్స్ స్కూల్ లో జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో రివైవ్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ వారిచే ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపు కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మరియు స్థానిక ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. డయాబెటిక్ ఫుట్, వెరికోవెన్స్, రక్తనాళాలు, సాధారణ ప్రసవం, మోకాళ్ళ సమస్య, మెదడు వ్యాధులు, చిన్నపిల్లల డాక్టర్ మరియు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని .. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు సహాయపడతాయని తెలిపారు, ఇటువంటి ప్రజాసేవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వీర మహిళలకు మరియు ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయినింగ్ కమిటీ మెంబర్ ప్రజిత్ గౌడ్, కొల్లా శంకర్, శ్రీనివాస్ గోవిందా,పవన్, వీరబాబు మరియు వీర మహిళలు దుర్గ లక్ష్మి, రత్న వేణి, నాగ వరలక్ష్మి, రాధిక, సింధు, వానిదేవి, శ్రీదేవి, సరోజినీ, నారాయణమ్మ, సుజాత,సత్య, భూలక్ష్మి, సత్యవతి, నాగలక్ష్మి, కుమారి, వీర వేణి, విజయలక్ష్మి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నర్సన్నపల్లిలో వైభవంగా దుర్గామాత ఉత్సవాలు!

**బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**తొమ్మిది రోజుల పాటు వివిధ అవతారాల్లో దుర్గామాత దర్శనం**

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. గ్రామంలో నెలకొన్న పండుగ వాతావరణం**





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గామాత వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాసమొల్ల రవి ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తుల రాకతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది.

### బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి పూలు సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, చిన్నారులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో పూజలు నిర్వహిస్తూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

### తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు

దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారిని ఒక్కో ప్రత్యేక అవతారంలో అలంకరించి పూజలు నిర్వహించనున్నారు. ప్రతి రోజు అమ్మవారి అలంకరణకు అనుగుణంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకునేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు అందరినీ ఒకచోట చేర్చి ఐక్యతను చాటుతున్నాయి. గ్రామస్తులు పరస్పర సహకారంతో ఉత్సవాల్లో పాల్గొంటూ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు. అమ్మవారి ప్రతిష్ఠాపన నుంచి ప్రత్యేక పూజల వరకు ప్రతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

### గ్రామంలో పండుగ వాతావరణం

నర్సన్నపల్లి గ్రామంలో దుర్గామాత ఉత్సవాలు ప్రారంభం కావడంతో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతుండగా, గ్రామంలో ఆధ్యాత్మిక సందడి కనిపిస్తోంది. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు దుర్గామాత సేవా సమితి సభ్యులు కృషి చేస్తున్నారు. గ్రామస్తుల సహకారంతో నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు. దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు. రానున్న రోజుల్లో అమ్మవారు వివిధ అవతారాల్లో దర్శనమివ్వనుండటంతో భక్తుల్లో మరింత ఉత్సాహం నెలకొంది

# క్రిప్టో కరెన్సీ పేరుతో భారీ మోసం

# ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్

- ఐటీసీ గ్లోబల్ పేరుతో నకిలీ వెబ్‌సైట్
- రెండేళ్లలో పెట్టుబడులు రె ట్టింపు అవుతాయనిమోసం
- పోంజీ స్కీమ్, మల్టీ లెవల్ మార్కెటింగ్ ద్వారా వంద లాది మందికి టోకరా
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాల్లో 500 మంది బాధితు లు
- కోట్లలో మోసం జరిగినట్లు అనుమానం
- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ బాధితులు
- మొత్తం 10 కోట్లకు పైగా మోసం చేసిన నిందితులు
- ఆదిలాబాద్ వన్ టౌన్ పరి ధిలో 3 నుంచి సుమారు రూ.21 లక్షలు వసూలు
- జూమ్ మీటింగ్‌లు, హోటళ్ల లో సమావేశాలతో ప్రజలకు వల
- ఆరుగురిపై కేసు నమోదు..
- ఇద్దరి అరెస్ట్, ఆస్తులు, సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ :** క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తా యని, రెండేళ్లలో పెట్టుబడు లు రెట్టింపు అవుతాయని నమ్మించి ప్రజలను మోసం చేసిన ఐటీసీ గ్లోబల్ సంస్థకు చెందిన ఇద్దరు నిందితుల ను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ ము ఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వందలాది మందిని మోసం చేసి కోట్ల రూపాయలు వసూలు చేసి నట్లు అనుమానిస్తున్నామని పేర్కొన్నారు.ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయు ల సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. తలమడుగు మండలం రు య్యాడి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు జువ్వక న ర్సింలును ఐటీసీ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు సంప్రదిం చి, పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని, పెట్టు బడి రెట్టింపు అవుతుందని, ఁ4o4 రాబడులు కూడా పొందవచ్చని నమ్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి మాటలు నమ్మిన న ర్సింలు 2023లో ఐటిసి 58 708 ఐడీ ద్వారా రూ.7,50, 000 పెట్టుబడిగా పెట్టారు. అయితే పలుమార్లు డబ్బు లు తిరిగి ఇవ్వాలని కోరినా నిందితులు చెల్లించకపోవ డంతో బాధితుడు పోలీసు లను ఆశ్రయించాడు. దీంతో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీ స్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 17/2026, సెక్షన్లు 420, 40 9 ఐపీసీ, ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) చట్టంలోని సెక్ష న్లు 3, 4 ప్రకారం కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిందితులు ష్టిఅఎశ్రీబఎ.శీతీస్త్ర పేరుతో వెబ్‌సైట్‌ను రూ పొం దించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీ పే రుతో పెట్టుబడుల పథకాన్ని నిర్వహించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. రూ. 1,000 నుంచి రూ.3 లక్షల వరకు వివిధ ప్యాకేజీలను ప్రవేశపెట్టి, పెట్టుబడి పెట్టిన మొత్తం రెండేళ్లలో రెట్టింపు అవుతుందని ప్రజలను న మ్మించారు.ఈ పథకంలో నా న్ వర్కింగ్ ప్లాన్, వర్కింగ్ ప్లాన్ పేరుతో రెండు విధానా లను ప్రవేశపెట్టారు. నాన్ వ ర్కింగ్ ప్లాన్‌లో రెండేళ్లకు పె ట్టుబడి రెట్టింపు అవుతుం దని, వర్కింగ్ ప్లాన్‌లో కొత్త సభ్యులను చేర్చితే వారి పె ట్టుబడులపై 25 శాతం వర కు కమీషన్ లభిస్తుందని ఆ శ చూపినట్లు గుర్తించారు.

ఎక్కువ లాభాలు వస్తాయ నే ఆశతో మరింత మందిని సభ్యులుగా చేర్చుకునేలా ప్రోత్సహించి, వారి నుంచి డబ్బులు వసూలు చేసిన ట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రజల్లో నమ్మకం



కలిగించేం దుకు వివిధ ప్రాంతాల్లోని హోటళ్లు, లాడ్జీలలో సమా వేశాలు నిర్వహించడంతో పాటు జూమ్ మీటింగ్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వా రా పథకం గురించి వివ రిం చారు. డైరీలు, క్యాలెండర్లు పంపిణీ చేస్తూ తమ సంస్థపై నమ్మకం కలిగించే ప్రయ త్నం చేశారు.పెట్టుబడులు పెట్టాలనుకునే వారితో వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయిం చి, ఆన్‌లైన్ ఎక్స్ఛేంజ్‌లు లేదా గూగుల్ పే వంటి డిజి టల్ చెల్లింపు మార్గాల ద్వా రా డబ్బులు పంపించాలని సూచించారు. డబ్బులు చె ల్లించిన వారికి వారి ఐడీల లో ఐటీసీ క్రిప్టో కరెన్సీ జమ చేసినట్లు చూపించేవారు.

కొత్త క్రిప్టో ప్లాట్‌ఫామ్‌లపై విచారణ:

ప్రస్తుతం యుఎస్-డిఎక్స్, డెక్సా పేర్లతో ఉన్న క్రిప్టో కరె న్సీ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూ డా పెట్టుబడిదారులను ఆక ర్షిస్తున్నారనే సమాచారాన్ని పోలీసులు పరిశీలిస్తున్నా రు. ఈ ప్లాట్‌ఫామ్‌ల కార్య కలాపాలు, ఆర్థిక లావాదేవీ లు, నిందితులతో ఉన్న సం బంధాలపై దర్యాప్తు కొన సాగుతోంది.

### ఆదిలాబాద్‌లో ఐదుగురికి రూ.21 లక్షల నష్టం

2023లో నిందితులు తమ ఏజెంట్ల ద్వారా ఆదిలాబాద్ కు వచ్చి ద్వారక హోటల్‌లో సమావేశాలు నిర్వహించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీలో పెట్టు బడులు పెడితే అధిక లా భాలు వస్తాయని ప్రజలను నమ్మించినట్లు విచారణలో వెల్లడైంది.ఈ కేసులో ఫి ర్యాదుల ప్రకారం బాధితు లు పెట్టుబడిగా చెల్లించిన వివరాలు ఇలా ఉన్నాయి. జువ్వక నర్సింలు -- రూ.7. 50 లక్షలు, చిక్కి గంగాధర్ రూ.7.50 లక్షలు అడ్డీ కాం తారెడ్డి -- రూ.6.21 లక్షలు ఆదిలాబాద్ వన్ టౌన్ పో లీస్ స్టేషన్ పరిధిలో మొత్తం ఐదుగురు బాధితులు సు మారు రూ.30 లక్షలు నష్ట పోయినట్లు గుర్తించారు. ప్ర జల నుంచి డబ్బులు వసూ లు చేసిన అనంతరం వెబ్ సైట్‌ను మూసివేసి, పెట్టుబ డులు తిరిగి చెల్లించకుండా నిందితులు కాలయాపన చేసినట్లు పోలీసుల విచా రణలో వెల్లడైంది. బాధితు లు డబ్బులు తిరిగి ఇవ్వాల ని కోరినప్పటికీ, మరికొన్ని రోజుల్లో చెల్లిస్తామని చెబు తూ తప్పించుకున్నట్లు ఆరో పణలు ఉన్నాయి.

**నిందితుల వివరాలు:** ఎ1. పొలమారశెట్టి రత్న రాజు (47), తండ్రి ప్రకాష్ రావు, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ -- ఐటీసీ గ్లోబల్ వ్య వస్థాపకుడు. (అరెస్ట్)ఎ2. దొండపాటి లక్ష్మణరావు ఏ లాజరస్ (46), తండ్రి సోమ రాజు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ -- ఐటీసీ గ్లోబల్ సహ వ్యవస్థాపకుడు. (అరె స్ట్)ఎ3. గోపికృష్ణ -- సంస్థ ప్రతినిధి.ఎ4. అజీమ్ ఖాన్ -- సంస్థ ప్రతినిధి.ఎ 5. గా జుల ప్రమోద్ కుమార్ -- ఏ జెంట్, వరంగల్.ఎ6. వేము నూరి సుధీర్ -- ఏజెంట్, వ రంగల్.

### ఆస్తులు, సెల్‌ఫోన్లు స్వాధీనం

ఈ కేసులో ఆరుగురిపై కేసు నమోదు చేయగా, ప్రధాన నిందితుల్లో ఇద్దరిని పోలీ సులు అరెస్ట్ చేశారు. దర్యా ప్తులో భాగంగా నిందితుల కు సంబంధించిన జహీ రా బాద్, రాజమండ్రికి సంబం ధించిన ఆస్తులు, సెల్‌ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నా రు. స్వాధీనం చేసుకున్న వస్తువులు, ఆర్థిక లావాదే వీలను పరిశీలిస్తూ మిగిలిన నిందితుల పాత్ర, ఇతర బా ధితుల వివరాలు, మోసాని కి గురైన మొత్తం నగదు వివరాల ను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసా గిస్తున్నారు.

### ప్రజలకు ఎస్పీ సూచనలు

క్రిప్టో కరెన్సీ పేరుతో తక్కువ సమయంలో పెట్టుబడులు రెట్టింపు చేస్తామని, అధిక లాభాలు ఇస్తామని చెప్పే వ్యక్తులు, సంస్థల పట్ల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. ఆన్ లైన్ ప్రచారాలు, జూమ్ మీ టింగ్‌లు, ఏజెంట్ల మాటలు నమ్మి కష్టార్జిత డబ్బులను పెట్టుబడిగా పెట్టవద్దని తెలి పారు. ఏదైనా పెట్టుబడి ప థకంలో చేరే ముందు ఆ సం స్థ విశ్వసనీయత, చట్టబద్ధ తను పూర్తిగా పరిశీలించా లని సూచించారు.ఇలాంటి మోసాలకు గురైనవారు వెం టనే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని, సై బర్ ఆర్థిక మోసాలకు గురై తే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు సమా చారం అందించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీ వన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్‌స్పెక్ట ర్ బి. సునీల్ కుమార్, ఎస్ ఐ లు అశోక్, సంజయ్, సి బ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## జాతీయ బీసీ కమిషన్ చైర్ పర్సన్‌ను కలిసిన తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సాధన సమితి చైర్మన్ డా. వెన్న ఈ శ్వరప్ప



**ఆదిలాబాద్ :** కేంద్ర ప్రభుత్వ నేషనల్ బ్యా క్వర్డ్ క్లాస్ కమిషన్ చైర్ పర్స న్ సాధ్వి నిరంజన్ జ్యోతి ని తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సా ధన సమితి చైర్మన్ డా వెన్న ఈశ్వరప్ప ఆదివారంమర్యా ద పూర్వకంగా కలిశారు. హై దరాబాద్ లోని టూరిజం ప్లాజాలో కలసి చైర్ పర్సన్ ని సన్మానించారు. తెలంగా ణ రాష్ట్రంలోని బీసీల విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ని సమస్యలను పరిష్కరిం చాలని, తెలంగాణ రాష్ట్రం లోని 28 బీసీ కులాలను కేం ద్ర ఓబీసీ జాబితాలో చేర్చా లని విజ్ఞాపన పత్రం అంద జేశారు. రాజ్యసభ సభ్యు లు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృ ష్ణయ్యతో కలిసి బీసీల హ క్కులను వివరించారు. రా జ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ య్య కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని, చట్ట స భల్లో బీసీలకు 50% రిజర్వే షన్ లు కల్పిం చాలని కోరా రు. బీసీల సమస్యలను కేం ద్రప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లి పరిష్కరింప జేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వి విధ కులసంఘాల రాష్ట్ర నా యకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సరస్ ఫేయిర్‌ని సందర్శించిన ఆదిలాబా ద్ జిల్లా జన వికాస సమాఖ్య ఓబీలు, కార్యనిర్వాహక సభ్యులు




**ఆదిలాబాద్ :** హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ సమీపంలో హెచ్ ఎం డిఏ గ్రౌండ్ పక్కన ఈ నెల 7 నుంచి 18 వరకు సరస్ ఫె యిర్ లో భాగంగా జిల్లా గ్రా మీణ అభివృద్ధి సంస్థ జన వికాస జిల్లా సమాఖ్య ఆది లాబాద్ నుండి జిల్లా సమా ఖ్య ఓబీలు కార్యనిర్వాహక సభ్యులు శనివారం రాత్రి సరస్ ఫెయిర్ బయలుదేరా రు. ఈ సందర్భంగా ఆది వా రం గ్రామీణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేస్తున్న ఉత్పత్తుల ప్రదర్శనను ప్ర త్యక్షంగా తిలకించారు. దాదాపు 12 రాష్ట్రాల నుం చి మహిళా సంఘాలు చే స్తున్న ఉత్పత్తులను ప్రత్య క్షంగా చూశారు. ఈ సంద ర్భంగా పలువురు జిల్లా కా ర్యనిర్వాహక సభ్యులు ఉ త్పత్తులను అక్కడి మహిళ లతో అడిగి తెలుసుకున్నా రు. ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ మండలం ఖైర త్వాడ, ఉట్నూరు మండల కేంద్రంలోని ఉట్నూర్ ఎక్స్ రోడ్డు వద్ద తయారు చేసిన మోహా లడ్డు దుకాణాలను సందర్శించారు. జ్యూట్ బ్యా గుల తయారీ తదితర దుకా ణాలను సందర్శించారు. మ హిళా శివ్ సభ్యులు తయా రు చేస్తున్న ఉత్పత్తుల నా ణ్యతను ధరలను వస్తు వు లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భ న కార్యక్రమంలో జిల్లా సమై క్య అధ్యక్షురాలు లక్ష్మీ మం జుష కదం, బోథ్ మండల అధ్యక్షులు,కార్యదర్శులు కుంట శోభా రెడ్డి, జాదవ్ శెవంతబాయి, 18 మండ లాల నుంచి బయలుదేరిన మండల సమాఖ్య అధ్యక్షు లు, కార్యదర్శి, కోశాధికారి, జిల్లా సమాఖ్య అకౌంటెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొ న్నారు.

## దీక్ష చేసే వారికి రక్షణ ఇస్తున్న కాళ్ళకల్ బంగారమ్మ

**-అమ్మ'ను కొలిచే వేళాయే.. శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు**

**మనోహరాబాద్ :** మండల పరిధిలో కొంగుబంగారంగా భక్తులకు దీవెనలు ఇస్తున్న కాళ్ళకల్ బంగారమ్మ. ఈ ఆలయంలో అయ్యప్ప మాల వేసిన భక్తులకు అలాగే దుర్గామాత మాల వేసే వారికి నీడలా ఉంటు జాతీయ రహదారిపై వెళ్లే వారు మొక్కులు మొక్కే భక్తులకు శుక్రవారం, ఆదివారం, భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ రద్దీగా ఆలయం ఉంటుంది. దేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం నాడు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయంలో సుమారు 150 మంది దుర్గామాత మాల వేసుకుని దేవి శరన్నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన పూజారి వేణుగోపాల్ శర్మ తెలిపారు. ప్రతినిత్యం అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయానికి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం స్వీకరించాలని కోరారు. కొలిస్తే ఆ తల్లి కరుణతో మన జీవితాన్నే మారుస్తుందని భక్తుల నమ్మకం అచంచల విశ్వాసం. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.ఉదయం నుంచే భక్తులు ఆలయంలో బారులు దీరారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తారు. అలాగే మాలధారణ గావించే భక్తులు వేద పండితలతో కంకణం కట్టించుకున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967